మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట





కుటుంబ సర్వేలో భాగంగా ఖానాపూర్ గ్రామంలో పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

# కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## ఖానాపూర్‌లో సర్వేను పరిశీలించిన వనపర్తి కలెక్టర్ ఆదర్శ సురభి

**ఆత్మకూరు నవంబరు 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇంటింటి కుటుంబ సర్వేను స్థానిక అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శసురభి సూచించారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటింటి కుటగన సర్వేలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధి లోని ఖానాపూర్ గ్రామంలో స్వయంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు భవిష్యత్తులో అందించాలంటే ప్రభుత్వం నిర్వహి స్తున్నటువంటి కుటుంబ సర్వే చాలా కీలకంగా మారిందని ఈ నేపథ్యంలో అధికారులు ఎలాంటి పరపదాలకు తావివ్వకుండా కుటుంబ సర్వేను శ్రద్ధతో నిర్వహించాలని సూచించారు. కులగణన కుటుంబ సర్వేకు సంబంధించి అధికారులు అలసత్వం ప్రదర్శించిన పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిస్టర్ ఆత్మకూర్ తహాశీల్దార్ షేక్ చాంద్ పాషా, కౌన్సిలర్ చెన్నయ్య వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

### యూనివర్సిటీ అభివృద్ధికి

# మాస్టర్ ప్లాన్

- వచ్చే ఏడాది నుంచి అందుబాటులోకి మరో రెండు హాస్టళ్లు
- మహిళా వసతిగృహం ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి



మహిళా వసతి గృహాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి , చిత్రంలో విసి శ్రీనివాస్

**మహబూబ్‌గర్ బ్యూరో, నవంబరు 6 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పాలమూరు యూనివర్సిటీలో బుధవారం నూతనంగా నిర్మించిన మహిళా వసతి గృహాన్ని ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్‌తో కలిసి ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించామని,వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇంకో రెండుహాస్టల్‌లు అందుబాటులో ఉంచుతామన్నారు. వచ్చే ఏడాదినుంచి పాలమూరు యూని వర్సిటీలో ఇంజనీరింగ్ లా కళాశాల తరగతులు కూడా ప్రారంభం కానున్నా యన్నారు. ఇప్పటికే యూనివర్సిటీ అభివృద్ధికి రూపాయలు 100కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని, యూనివర్సిటీని దేశంలోనే అత్యున్నత స్థానంలో నిలిపి ఒక ప్రత్యేకగుర్తింపు తీసుకురావడానికి తామంతా కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. రూ.10కోట్లతో హాస్టల్ నిర్మించామని, 75గదులు ఉన్నాయని, అధునాతన సదుపాయాలతో నిర్మించామని వీసీ శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్స్ డాక్టర్ చంద్ర కిరణ్, డాక్టర్ నూర్జహాన్, వైస్ ప్రిన్సిపల్ కృష్ణయ్య, వార్డెన్లు డా సంధ్యారాణి, కల్పన, మాధురిమోహన్లు, అధ్యాపకులు డాక్టర్ అరుణ్ కుమార్, గాలన్న, రవికుమార్ జ్ఞానేశ్వర్,పాల్గొన్నారు.

### ఆత్మకూర్ మార్కెట్‌ను

# సందర్శించిన జిల్లా కలెక్టర్



ఆత్మకూరులోని మార్కెట్ యార్డులో అధికారులను అడిగి వివరాలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

**ఆత్మకూరు నవంబరు 6 ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును బుధవారం ఉదయం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రత్యేకంగా సందర్శించి రైతులతో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి సన్న రకాల ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్న నేపథ్యంలో అధికారులు తగు జాగ్రత్తలు వహించి ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు కూడా అధికారులకు సహకరించి ధాన్యం కొనుగోలు విక్రయించేందుకు తోడ్పాటు అందించాలని రైతులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని స్థానిక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇదిలా ఉండగా వ్యవసాయ మార్కెట్ లోని వరి ధాన్యాన్ని ఎంపిక చేసే విషయంపై స్థానిక వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకుని సరైన సమాధానం చెప్పకపోవడంతో మార్కెట్ యార్డులోని అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్‌ను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంబడి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు మనివర్ధన్ రెడ్డి ఆత్మకూర్ తహాశీల్దార్ చాంద్ పాషా తదితరులు ఉన్నారు.

# రైతును రుణ విముక్తుడిని చేశాం

- కాంగ్రెస్‌తోనే రైతు సంక్షేమం
- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 6, ప్రభాతవార్త:** రైతును రుణ విముక్తుడిని ఈ ప్రజా ప్రభుత్వం చేసిం దని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నా రు. హన్వాడ మండలం ఇబ్రహీంబాద్‌లో బుధవారం ధా న్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వరి కొనుగోలు కేంద్రాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ప్రజా ప్రభుత్వంలో అలా కాకుండా రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, వారు పండించిన ధా న్యాన్ని కొనుగోలు చేసేందుకు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశామ న్నారు. సన్నాలు పండించిన రైతుకు రూ.500 బోనస్ కూడా ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్, నవనీత, సవిత, సునీత, రమాదేవి, రాంమోహన్ రెడ్డి, బాల్‌రెడ్డి, కొత్త వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

# సమగ్ర సర్వే షురూ..

- ఇంటింటి కుటుంబ సర్వే ఇండ్ల జాబితా తయారీ ప్రారంభం
- ఎన్యుమరేటర్లకు పూర్తి సమాచారం ఇవ్వాలి
- ఎమ్మెల్యే యెన్నం, కలెక్టర్ విజయేందిర బోయి
- మహబూబ్‌నగర్ మున్సిపాలిటిలో సర్వే తీరు పరిశీలన



సర్వే వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి,కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 6 ప్రభాతవార్త:** జిల్లాలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే (సామాజిక,ఆర్థిక,విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే) అన్ని గ్రామాల్లో ప్రారంభమైంది. బుధవారం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఏనుగొండ (5వ వార్డ్) ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా ఇండ్ల జాబితా తయారీ కార్యక్రమం ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డిలు పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఈ నెల 6,7,8 తేదీల్లో ఎన్యూమ రేటర్ లు ఇండ్ల జాబితా తయారీ, ప్రతి ఇంటికి స్టికర్ అంటించడం జరుగుతుందనిన్నారు. ఈ సర్వే లో వివిధ శాఖల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొంటారని, ఉపాధ్యాయులు ఉదయం పాఠశాలకు హాజరై మధ్యాహ్నం నుంచి సర్వేలో పాల్గొంటారని తెలిపారు. సర్వేకు వచ్చిన ఎన్యూమరేటర్లకు ఇంటి యజమానులు, కుటుంబ సభ్యులు పూర్తి సమాచారం అందించి సహకరించాలని తెలిపారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు దగ్గర ఉంచుకోవాలని సర్వే సిబ్బందికి పూర్తి సమాచారం అందించాలని కోరారు ఎమ్మెల్యే యెన్నం మాట్లాడుతూ పేదలకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ప్రయోజనాలు కల్పించేందుకే సోషియో ఎకనామికల్ సర్వే చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు సంపద అందించే ప్రభుత్వం అని, అందుకే అర్హులైన పేదలను గుర్తించి, వారికి చెందాల్సిన హక్కు అందించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు వనజ, ఖాజా పాషా, శాంతయ్య, తిరుమల వెంకటేష్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**కలెక్టర్ పరిశీలన..**

మహబూబ్ నగర్ రూరల్ మండలం,కోయిల్‌కొండ మండలం లో సమగ్ర ఇంటింటి సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ మహబూబ్ నగర్ రూరల్ మండలం రాంచంద్రాపూర్,కోయిల్ కొండ మండలం మల్కా పూర్ గ్రామంలో సమగ్ర ఇంటింటి సర్వే ఇండ్ల జాబితా తీరును జిల్లా కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. ఎన్యూమరేటర్‌లు ప్రతి ఇంటికీ స్టిక్కర్ వేయాలని, సమగ్రంగా సమాచారం సేకరించాలని సూచించారు. కోయిల్‌కొండ మండలం ఆచార్యపూర్ గ్రామంలో ఐ.కె.పి. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్లు పరిశీలించారు. రైతులు,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తో మాట్లాడారు. తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి మిల్లు కు రవాణా చేయాలని అన్నారు. రైతులు ధాన్యం ఆరబెట్టి తాలు లేకుండా తీసుకు రావాలని,సన్న రకం ధాన్యం కు మద్దతు ధరకు అదనంగా 500 రూ.లు బోనస్ చెల్లిస్తుందని తెలిపారు.


### ఘనంగా కురుమూర్తి స్వామి

# అలంకరణ ఉత్సవ ఊరేగింపు

**ఆత్మకూరు నవంబరు 6 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజు స్వామి వారి అలంకరణ ఉత్సవం ఘనంగా జరిగింది. ఆత్మకూరు పట్టణంలోని ఎస్బిఐ కార్యాలయంలో ఆనవాయితీగా భద్రపరిచినటువంటి స్వామి వారి ఆభరణాలను బ్యాంకు అధికారులు,కురుమూర్తి స్వామి దేవాలయ అధికారులు తదితరుల సమక్షంలో బ్యాంకు లాకర్ ను తెరిచి ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బ్యాంకు కార్యాలయం నుండి ఆత్మకూరులోని పరమేశ్వర స్వామి దేవస్థానానికి తరలించారు. అంతకుముందుగా బ్యాంకు కార్యాలయంలో స్వామి వారి ఆభరణాలకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి వర్కటం జగన్నాథ్ రెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి అలంకరణ ఉత్సవానికి ఉమ్మడి ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్వామి వారి ఆభరణాలను భాజభజంత్రీలతో భక్తులు ప్రత్యేకంగా నృత్యాలు చేస్తూ పరమేశ్వర స్వామి చెరువు కట్ట వద్ద మరో మారు పూజలు నిర్వహించి కొత్తపల్లి దుప్పల్లి అమలాపురం మీదుగా కురుమూర్తి స్వామి ఆభరణాలను దేవస్థానానికి తరలించారు. ఈ సందర్భంగా కురుమూర్తి స్వామి అలంకరణ ఉత్సవ ఊరేగింపు కార్యక్రమానికి ఆత్మకూరు సిఐ శివకుమార్ అమరచింత ఆత్మకూర్, మదనాపూర్ ఎస్సైలతో పాటుగా పలువురు పోలీస్ సిబ్బంది ప్రత్యేక భద్రత ఏర్పాటు నిర్వహించారు.



కురుమూర్తి స్వామి ఆభరణాలను ఊరేగింపుగా తీసుకువెళుతున్న మక్తల్ , దేవరకద్ర ఎమ్మెల్యేలు



అమరచింతలో కురుమూర్తి స్వామి పట్టు వస్త్రాలను దర్శించుకుంటున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

## అంగరంగ వైభవంగా కురుమూర్తి స్వామి పట్టు వస్త్రాలు ఊరేగింపు

**పట్టు వస్త్రాలను దర్శించుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**అమరచింత నవంబరు 6 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా కొలువుదీరిన కురుమూర్తి స్తామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అమరచింత పట్టణానికి చెందిన పద్మశాలి కులస్తులు అనావాయితీగా శ్రీ మార్కెండేయ దేవాలయంలో ప్రత్యేక మగ్గం ఏర్పాటు చేసి 15 రోజులు నియమనిష్టలతో కురుమూర్తి స్వామి పట్టు వస్త్రాలు తయారు చేశారు. బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని కురుమూర్తి స్వామి పట్టు వస్త్రాలను శ్రీ మార్కెండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణంలో శ్రీ మార్కెండేయ ఆలయం నుండి భాజా భజంత్రీల మధ్య బాణాసం,కాలుస్తూ అంగరంగ వైభవంగా శ్రీ కురుమూర్తి స్వామి పట్టు వస్త్రాల ఊరేగింపు నిర్వహించారు. అలాగే కురుమూర్తి స్వామి పట్టు వస్త్రాలను మక్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి, పిసిసి రాష్ట్రాధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీ కాంతరెడ్డి పట్టు వస్త్రాలను ప్రత్యేకంగా దర్శించుకున్నారు. అలాగే పట్టు వస్త్రాల ఊరేగింపు సందర్భంగా భక్తు లు భారీగా చేరుకొని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మార్కెండేయ ఆలయ కమిటీ అధ్యక్షులు మహంకాళి విష్ణు, దేవరకొండ లచ్చన్న, పారుపల్లి చింతన్న ,మెరువ రాజు, క్యామ భాస్కర్, కామ శ్రీనివాసు లు, నామాల రవి, పారుపల్లి గోవర్ధన్, పారుపల్లి శ్రీనివాసులు, తిరుమల లడ్డు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# సిబ్బందికి పూర్తి సమాచారం అందించాలి

**కోయిలకొండ సర్వేను పరిశీలించిన కలెక్టర్ విజయేంద్ర బోయి**

**కోయిల్‌కొండ, నవంబరు 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పనితీరును జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి బుధవారం మండలంలోని మల్కాపూర్ గ్రామంలో అధికారులు చేపడుతున్న సర్వే పనుల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 7, 8 తేదీల్లో ఎన్యుమరేటర్లు ఇండ్ల జాబితా తయారీ ఇంటికి స్టిక్కర్ అంటించడం జరుగుతుందన్నారు. సర్వేలో వివిధ శాఖల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. సర్వేకు వచ్చిన ఎన్యుమరేటర్లకు ఇంటి యజమానులు, కుటుంబ సభ్యులు పూర్తి సమాచారం అందించి సహకరించాలన్నారు. ఆధార్‌కార్డు,రేషన్‌కార్డు దగ్గరఉంచుకుని సిబ్బందికి పూర్తి సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. అక్కడి నుండి జిల్లా కలెక్టర్ మండలంలోని ఆచార్యపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులు కొనుగోలు నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడుతూ తేమశాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు రవాణా చేయాలన్నారు. రైతులు ధాన్యం ఆరబెట్టి తాలు లేకుండా కొనుగోలు కేంద్రాల దగ్గరకు తీసుకురావాలన్నారు. సన్నరకం ధాన్యం మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించి అన్ని అంశాలను క్లుప్తంగా పేర్కొనాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. తప్పిదాలకు చోటివ్వరాదన్నారు. కార్యక్రమంలో మం డల తహసిల్దార్ రాజాగణేష్, ఎంపిడిఓ కాళప్ప, ఐకెపి ఎపిఎం మల్లేష్ పాల్గొన్నారు.



సమగ్ర కుటుంబ సర్వే వివరాలను తెలుసుకుంటున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

### అధిక ఫీజులు వసూలు చేస్తే

# అఫీలియేషన్ రద్దు చేస్తాం

- గద్వాల ఎస్వీఎమ్ డిగ్రీ,పీజీ కళాశాలకు నోటీసులు
- వీసీ ఆచార్య శ్రీనివాస్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 6, ప్రభాతవార్త:** పాలమూరు యూని వర్సిటీ పరిధిలో ఉన్న ప్రైవేటు డిగ్రీ,పీజీ కాలేజీలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకొని అఫీలియేషన్ రద్దు చేస్తామని ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం పరిపాల భవనంలో విద్యార్థి సంఘాలు ఆందోళన నిర్వహించి, ఎస్వీఎమ్ డిగ్రీ,పీజీ కాలేజ్ గద్వాల్ యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేసి విద్యార్థులను వేధిస్తున్నారని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్వీఎమ్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ గద్వాల వారికి షోకాస్ నోటీసు జారీ చేశామని, అధిక ఫీజులు వసూలు చేసినట్లు నిరూపణ అయితే అఫిలియేషన్ రద్దు చేస్తామని అన్నారు. విద్యార్థి సంఘం నాయకుడు, జేఏసీ చైర్మన్ బత్తినిరాము, కార్తీక్, మీసాల గణేష్ పిసి శ్రీనివాస్‌కు వినతి పత్రం ఇచ్చారు.

### కుటుంబ సర్వేలో తప్పులు లేకుండా

# నమోదు చేయాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్, ఆదర్శ్ సురభి**



సర్వేను పరిశీలిస్తున్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**అమరచింత నవంబరు 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా అధికారులు వివరాలు నమోదు చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్, ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ఎనిమిదో వార్డులో అధికారులు నిర్వహిస్తున్న సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర కుటుంబ సర్వేలో అధికారులు ప్రతి బ్లాక్ లో సర్వే మొదలు పెట్టాలని అలాగే సర్వే ముందు ఆయా గ్రామాలకు చెందిన అధికారులు సమగ్ర కుటుంబ సర్వే గురించి ముందుగా టామ్ టామ్ వేయించాలని అన్నారు. అలాగే సర్వే అధికారులు ప్రతి ఇంటికి స్టిక్కర్లు వేసి సర్వేలో ప్రతి ఇంటికి నంబర్లను ఎలాంటి తప్పులు లేకుండా సరిగ్గా వేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు ,తహశీల్దార్ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ ,మండల వ్యవసాయ అధికారి అరవిందు తదితరులు ఉన్నారు.

### సువర్ణ బూషితుడైన కురుమూర్తి స్వామి

# వైభవంగా అలంకారోత్సవం



స్వామివారి ఆభరణాలను అర్చకులకు అప్పజెబుతున్న దృశ్యం

## బీసీ హాస్టల్‌ను అన్ని రకాలుగా వసతులు కల్పిస్తాం

### పెబ్బేర్ మండల కాంగ్రెస్ నాయకుల హామీ

**పెబ్బేరు నవంబరు 6 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలకేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర హాస్టల్‌ను పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ మరుగు దొడ్లను పరిశీలించారు. భోజనం రుచికరంగా ఉంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వార్డెన్ సాగర్ హాస్టల్‌లో ఉన్నటువంటి పలు సమస్యలతో పాటు మరుగుదొడ్ల సమస్యలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియజేశారు. సమస్యలు విన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నాలుగు ఫ్యాన్లను అందజేస్తామన్నారు.




సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**థ్యాంక్యూ సీఎం సార్,బీసి బాలుర విద్యార్థులు హర్షం....**

ప్రభుత్వహాస్టళ్లలో డైట్,కాస్మొటిక్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచడంతో బీసీ బాలుర విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు హాస్టల్ విద్యార్థులు థ్యాంక్యూ సీఎం సార్ అని సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు మోతే రాముడు,రామన్‌గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్రమోని రాములు యాదవ్,యుగేంధర్‌రెడ్డి,దయాకర్‌రెడ్డి, బీరం రాజశేఖర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ రాములు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- ధాన్యం కొనుగోలులో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు
- ధాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ
- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి
- వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభానికి హాజరైన,పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి,కేశం నాగరాజుగౌడ్



పామిరెడ్డి పల్లె గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మక్తల్ ఎమ్మెల్యే

**అమరచింత నవంబరు 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల అరవింద్ రెడ్డి రైతుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం అమరచింత మండలంలోని పామిరెడ్డి పల్లె గ్రామంలో రైతు వేదికలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిసిసి రాష్ట్ర అధికారి ప్రతినిధి,కేశం నాగరాజుగౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక పూజలు నిర్వహించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ,రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు విక్రయించాలని ఆయన రైతులను కోరారు. అలాగే రైతులు దళారులకు వరి ధాన్యం అమ్మి మోసపోకుండా ఉండాలని ఆయన రైతులను కోరారు. అలాగే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి వరి గింజలు కొనుగోలు చేస్తుందని రైతులు ఆధైర్య పడకుండా ఉండాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ అధికారి ఉమాదేవి ,తహశీల్దార్ రవికుమార్ ,ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏఓ అరవిందు, ఏపీఎం శ్రీనివాసులు, సిసి బిసన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్, బీసీ రెడ్డి వెంకటయ్య ,మోహన్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు

## జగదీష్ ఎంపిక పట్ల హర్షం

**పెబ్బేరునవంబరు 6 ప్రభాతవార్త :** పట్టణంలోని జడ్. పి.హెచ్. ఎస్‌బాలల ఉన్నతపాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి జి.జగదీష్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఇటీవల పెబ్బేరులో జరిగిన ఉమ్మడి జిల్లాల కబడ్డీ అండర్17 బాలుర విభాగం పోటిల్లో విద్యార్థి ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈనెల 7నుంచి 9వరకు యాదాద్రి భువనగిరి జిల్లా మాదాపూర్‌లో జరిగే రాష్ట్రస్థాయిలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంపట్ల ఉపాధ్యాయులు నరసింహగౌడ్,డి కృష్ణయ్య, రంగారెడ్డి,ఇంద్రారావు, బీసన్న, శ్రీవిద్య,అరుణ, నాగమణి, మన్నెమ్మ, ప్రసన్న, కుమారి, సాయి, గీత , షర్మిష్ట దేవి, నరసింహ, వాణీ శ్రీ, పరిమళ, జయ తదితరులు అభినందించారు.




జగదీష్ ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

## డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయండి..

- ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?
- సమస్యను పరిష్కరించకపోతే నవంబర్ 15నుండి రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తాం
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టిన అంబేద్కర్ యువజన సంఘం




నిరసన తెలుపుతున్న దృశ్యం

**మక్తల్ టౌన్,నవంబరు 6 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గ పరిధిలో దాదాపు 70 మందికి పైగా ఉన్న డయాలసిస్ పేషంట్లు డయాలసిస్ చేసుకోవడానికి అనేక ఇబ్బందులకు ఓర్చుకుని నారాయణపేట, మహబూబ్‌నగర్ వంటి పట్టణాలకు వెళ్తుండడం వలన వెంటనే మక్తల్‌లో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల నుండి నేరుగా నారాయణపేట, మహబూబ్‌నగర్ వంటి పట్టణాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో మండల కేంద్రాలకు వచ్చి అక్కడి నుండి డయాలసిస్ సెంటర్లకు వెళ్లి డయాలసిస్ చేసుకుని తిరిగి రావాలంటే తీవ్ర వేదనకు గురవుతున్నారు. పైగా ఎక్కువ దూరం ప్రయాణం చేయలేని రోగుల పరిస్థితి విషమంగా ఉన్నది. వీరంతా వారానికి కనీసంగా మూడుసార్లు డయాలసిస్ చేసుకోవాల్సి ఉండడంతో కనీసంగా ఛార్జీలకు కూడా డబ్బులు లేక డయాలసిస్ చేసుకోలేక వాళ్ళ ఇళ్ల దగ్గరే ఉండిపోతున్నారు. ఇలా దూరంగా ఉన్న నారాయణపేట, మహబూబ్‌నగర్ వంటి పట్టణాలకు వెళ్లి డయాలసిస్ చేసుకోవడానికి కుటుంబం మొత్తం వారం పొడవునా అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటూ అప్పులు చేసి డయాలసిస్ చేసుకోవడం కోసం వెళ్లడం జరుగుతుంది. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులు వెంకటేష్, పోలప్ప, రామకృష్ణ, జగ్గలి రవికుమార్, మద్దిలేటి, రామకృష్ణ, కమ్మరి కిష్టప్ప, ఎండి కలీం, లోకే తేజవర్ధన్, ఆడం రాకేష్, జగ్గలి రమేష్, జుట్ట రామచందర్, కట్టెం సురేష్, శ్రీహరి బ్యాగరి, ముడుమాల్ మహాదేవప్ప, మాలె కట్టె శ్రీనివవాస్, కుర్మయ్య పాల్గొన్నారు.

## కులగణన ఇంటింటి సర్వే తప్పుల తడక

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్




సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

**వీపనగండ్ల నవంబరు 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణన ఇంటింటి సర్వే తప్పుల తడకగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ విమర్శించారు. బుధవారం నాడు వీపనగండ్ల మండల సమావేశం పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము చేపట్టనున్న ఇంటింటి సర్వేలో కులగణన పత్రంలో కొన్ని అంశాలను జోడించడం లేదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు ఎంత కూలా ఇస్తున్నారో అనే అంశాన్ని కూడా జోడించవలసి ఉన్నదని అయితే 24 కులాలకు సంబంధించి అందులో ఎలాంటి ప్రస్తావన లేదని ఆయన తెలిపారు. అదేవిధంగా మైనార్టీ లకు సంబంధించి వారికి కూడా కొంత లోటు జరిగిందని కొన్ని కాలలు మర్చిపోయారని ఆయన తెలిపారు. బీసీలు 52 శాతం ఉండగా వారికి సంబంధించిన బడ్జెట్లో తక్కువ కేటాయించడం వారి అభివృద్ధికి తోడ్పాటు అందించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా సూచించారు. అదేవిధంగా సిపిఎం వనపర్తి జిల్లా మూడవ మహాసభలు వీపనగండ్ల మండల కేంద్రంలో నవంబర్ 10,11 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పదో తేదీన బహిరంగ సభకు సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే హాజరవుతారు. అదేవిధంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వేస్లీ, టీ సాగర్ హాజరవుతున్నారు. ఈ మహాసభలో జిల్లాలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగుతుందని కృష్ణానది తీరాన ఉన్న లిఫ్టులను పునరుద్దరించాలని,పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, జూరాల చివరి ఆయకట్టు చిన్నంబాయి మండలానికి సాగులూరి అందించాలని వారు డిమాండ్ చేశారు. సింగోటం,గోపాల్‌దిన్నె లింకు కెనాల్ భూ నిర్వాసితులను ఆదుకోవాలని అన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా డబ్బులు వెంటనే ఇవ్వాలినిచ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పింఛన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభలో రైతులు, కూలీలు, కార్మిక సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఎం నాగిరెడ్డి, మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల నాయకులు మహబూబ్ పాషా, ఆర్ మౌలాలి సర్పంచ్, రవి ప్రసాద్, సిహెచ్ వెంకటయ్య, ఆశన్న, వి కృష్ణయ్య, బాల గౌడ్, ఖాజా హుస్సేన్, నిరంజన్, లక్ష్మణ్, ఆది, రాముడు, నరసింహ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డిఎం ఇర్ఫాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

### బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగేంధర్ గౌడ్

**వనపర్తి టౌన్ నవంబరు 6 ప్రభాతవార్త :** సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డిఎం ఇర్ఫాన్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగేంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇర్ఫాన్ పనిచేసిన ప్రతి చోట అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని, ఆయన అవకతవకలపై ఇప్పటికే రెండు సార్లు సస్పెండ్ అయ్యారని, అయినా తీరు మార్చుకోకుండా వనపర్తిలోనూ అవినీతి జోరు కొనసగిస్తున్నారన్నారు. ఆయనను ప్రభుత్వం ఇటీవలే బదిలీ చేసినా ఉత్తర్వులు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. కొత్త అధికారిని రానివ్వకుండా అవినీతి సొమ్ముతో ఉన్నతాధికారులను మచ్చిక చేసుకుని ఆటలు ఆడుతున్నాడని మండిపడ్డారు. డీఎంగా చేసిన వ్యక్తికే అనుభవం లేదని వంకలు పెడుతూ పొంకనాలు కొడుతున్నారని, పనిచేసిన ప్రతీ చోటా అయితే సస్పెన్షన్ లేకపోతే నోటీసులు అందుకున్న చరిత్ర ఇర్ఫాన్ కు ఉందని, ఇక్కడ మిల్లర్లతో కుమ్మక్కు అయ్యి బదిలీ అయినా వెళ్లకుండా నాటకాలు ఆడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బుల కోసం మిల్లర్లను కూడా ఒత్తిడికి గురి చేస్తున్నట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయని, కలెక్టర్,అడిషనల్ కలెక్టర్ కు ఈ తతంగం తెలియడం లేదా అని ప్రశ్నించారు. అదిలాబాద్ జిల్లాలో గోదాం ఇంచార్జిగా ఉండి అవకతవకలు చేస్తే మొదటిసారి సస్పెండ్ చేశారని,వరంగల్ రూరల్ జిల్లాలో మళ్ళీ అవినీతికి పాల్పడితే రెండవసారి సస్పెండ్ చేశారన్నారు. కామారెడ్డిలో రైస్ మిల్ పెట్టి దాదాపు 40 ఎసికెల (4 కోట్ల రూపాయల) ధాన్యం బంకర్ కింద దాచిపెడితే విచారణ జరిపిన అధికారులు షోకాజ్ నోటిసులు జారీ చేశారని, ఈ విషయంలో క్రిమినల్ కేసు కూడా నమోదు చేసినట్లు సమాచారం ఉందన్నారు. అక్కడి నుండి వికారాబాద్ జిల్లాకు బదిలీ చేస్తే లాంగ్ లీవ్ పెట్టి అక్కడ రిలీవ్ కాకుండానే నిబంధనలకు విరుద్ధంగా వనపర్తిలో జాయిన్ అవ్వడమే కాకుండా విధులు నిర్వర్తిస్తూ జీతం తీసుకుంటున్నాడని దీనిపై కూడా విచారణ జరుగుతుందన్నారు. గతంలో ముదిరెడ్డిపల్లి ఐజి గోదాముల్లో 28 ఎసికెల బిఆర్ఎల్ స్టాక్,జడ్చర్ల ఐజి గోదాముల్లో 27 ఎసికెల బిఆర్ఎల్ స్టాక్ బియ్యాన్ని హెడ్ ఆఫీస్ నుంచి అధికారులు వచ్చి రిజెక్ట్ చేసి వాటిని రీప్లేస్ చేయకుండా మిల్లర్లతో డబ్బులు తీసుకుని వేరే జిల్లాకు పంపించడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో గోదాములు ఖాళీగా ఉన్నప్పటికి స్వప్రయోజనాల కోసం షాద్‌నగర్ లో గోదాములు లీజుకు తీసుకుని అవినీతికి పాల్పడటం జరిగిందన్నారు. ఆయన వనపర్తికి వచ్చిందే దొడ్డి దారిన అని, పనిచేస్తుందే అక్రమంగా అయినా ఇక్కడి నుండి ఆయనను రిలీవ్ చేయకుండా కొనసాగించడం సమంజసం కాదన్నారు. అవినీతి అధికారి ఇర్ఫాన్ పై వెంటనే చర్యలు తీసుకోకపోతే అతనిపై సివిల్ సప్లయ్ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి నాయకులు రాఘవేందర్ గౌడ్, మహిందర్ నాయుడు, శివ శంకర్, మ్యాదరి రాజు, నాగరాజు గౌడ్, రామన్ గౌడ్, రమేష్, సత్యన్న, అల్వాల కృష్ణయ్య, మధుసూదన్, రాజు, అశోక్ ,సత్తూర్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మీడియాతో రాచాల యుగేంధర్ గౌడ్

### సైబర్ క్రైమ్ గురించి


## విద్యార్థులకు అవగాహన




యాంటీనార్కటిక్ దుష్పరిణాలను విద్యార్థులకు వివరిస్తున్న ఏఎస్సై శ్రీనివాసులు

**పెబ్బేరు నవంబరు 6 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలో జడ్. పి.హెచ్.ఎస్ పాఠశాలలో బుధవారం రోజు డ్రగ్స్, యాంటీనార్కటిక్,ప్రహరీ క్లబ్ గురించి పోలీస్‌లు విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పించారు. ప్రధానోపాధ్యాయులు ఎ.విష్ణువర్ధన్ రావు, ఏఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ గుట్కా,పొగాకు,పాన్ పరాగ్, డైజోఫాం లాంటి మత్తు పానీయాలకు, అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని కోరారు. యాంటినార్కటిక్ వలన అనేక అనార్థాలున్నాయన్నారు. పాఠశాల స్థాయిలో ప్రహరీ క్లబ్ ఏర్పాటు చేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది మాలిక్ నాయక్, రవి, రాజు నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శుభకార్యానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



శుభకార్యంలో పాల్గొన్న రావుల చంద్రశేఖర్

**కొత్తకోట నవంబరు 6 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోతులపల్లి వెంకటేష్ సాగర్ కూతురు ప్రధాన శుభకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరై వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు వామన్ గౌడ్, విశ్వేశ్వర్ , అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, కానాయపల్లి మాజీ సర్పంచ్ యాదన్న, యూత్ అధ్యక్షులు నెహ్రూ, నరోత్తమ్ రెడ్డి, రావుల రఘువర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, హోటల్ రాజు, రవీందర్ గౌడ్, కుర్మయ్య, ధనుష్, గోవర్ధన్, కొత్త నర్సింహా, వినోద్ కుమార్, డీకే లక్ష్మయ్య, బాబు, బురాన్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మూడు రోజులు

## నీటి సరఫరా నిలిపివేత

**మహబూబ్‌నగర్, నవంబర్ 6 ప్రభాతవార్త:** మల్లెబోయినపల్లి నీటి శుద్ధి కేంద్రానికి మొత్తం మూడు రోజులు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని మిషన్ భగీరథ గ్రిడ్ మహబూబ్నగర్ డివిజన్ కార్యనిర్వహక అభియాంత పుట్ట వెంకట్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శేరిపల్లి(తీ) స్టేజి దగ్గర ఎన్ హెచ్ 44 బ్లాక్ స్పాట్ల వద్ద రోడ్ వైండింగ్ కారుణామంగా మిషన్ భగీరథ పైపులైన్ మార్చిడం జరుగు తుందని, అందువలన ఇట్టి పని పూర్తి కావడానికి సుమారు మూడు రోజులు నీటి సరపరా ఆపివేయడం జరుగుతుంది. మరమ్మత్తుల కారణంగా జడ్చెర్ల మున్సిపాలిటీ మరియు దివిటి పల్లి 2తీబీరీ కు నీటి సరఫరా అంతరాయము కలుగుతుందని కావున ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## ఎస్సైగా బాధ్యతలు వెంకట్‌రెడ్డి

**ఉప్పునుంతల,నవంబరు 6 ప్రభాతవార్త :** ఇటీవల ఉప్పునుంతల ఎస్సైగా వెంకట్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, యశోద ఫంక్షన్ హాల్ ప్రొఫెసర్, నంది అవార్డు గ్రహీత డా. కొత్త చిన్నజంగిరెడ్డిలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో శాంతి భద్రత పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.



ఎస్సై వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

## పెబ్బేరు అభివృద్ధి పట్టించుకోని వనపర్తి ఎమ్మెల్యే

### పెబ్బేరు అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ పాలకవర్గం డిమాండ్

**పెబ్బేరు నవంబరు 6 ప్రభాతవార్త :** పెబ్బేర్ మున్సిపల్ ఆఫీసులో బుధవారం రోజు మున్సిపల్ పాలకవర్గం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. పెబ్బేరు అభివృద్ధిని ఎమ్మెల్యే మర్చిపోయారని అభివృద్ధికి ఎమ్మెల్యే సహకరించాలని పాలకవర్గం డిమాండ్ చేసింది. రోడ్డు విస్తరణవల్ల 160 ఇండ్లకు గాను 140 ఇఇండ్లు కులగొట్టామని 18 ఇండ్లు మిగిలిపోయాయని వాటిని కూడా కాంగ్రెస్ వాళ్లు అడ్డుపడుతున్నారని దీనిపై ఎమ్మెల్యే సహకరించాలని అలాగే కరెంటు పోల్స్ గాని, డ్రైనేజీ పనులకు నిధులు ఉన్న కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని దానికి కలెక్టర్,ఎమ్మెల్యే సహకరించాలని పాలకవర్గం డిమాండ్ చేసింది. పెబ్బేర్ వనపర్తి రోడ్డు పనులు ఆగిపోవడం వల్ల రోడ్డు గుంతల మాయంగా మారి ప్రయాణికులకు ఇబ్బందిగా ఉందని చాలామంది కింద పడ్డారని వారు తెలియజేశారు. బిజెపి క్యాంప్ నుంచి సుంకలమ్మ వరకు బీటీ రోడ్డు పనులు కూడా కాంట్రాక్టర్ మధ్యలో ఆపేసాడని ఎంత చెప్పినా వినడం లేదని మున్సిపల్ పాలకవర్గం తెలియజేసింది. అలాగే ఇంటిగ్రేటెడ్ షాపింగ్ కాంప్లెక్స్ 2021 నవంబర్ 3 ప్రారంభించామని అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు కోట్లు కేటాయించిందని ఆ నిధులు అయిపోయాయని దానికి మళ్ళీ 2 కోట్లు అవసరం పడుతుందని వారు తెలియజేశారు. మున్సిపల్ లో నిధులు ఉన్న అభివృద్ధి చేసుకోలేకపోతున్నాం మున్సిపల్ చైర్మన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ ,వైస్ చైర్మన్ కర్రేస్వామి, కౌన్సిలర్లు పార్వతి, సుమతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ పాలకవర్గం

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన : ఎస్ఐ కురుమూర్తి

**వెల్దండ, నవంబరు 6 ప్రభాతవార్త:** అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కురుమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో జీహెచ్ఎం సుగుణ అధ్యక్షతన నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమానికి ఎస్ఐ కురుమూర్తి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. సెల్‌ఫోన్‌కు వివిధ రకాల యాప్‌లు, లింక్‌లు, వ్యక్తిగత నెంబర్లను పంపించి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వ్యక్తుల పట్ల మోసపోకుండా ఉండాలని విద్యార్థులు తల్లిదండ్రులకు కూడా ఈఅవకాశాన్ని తెలియజేయాలన్ని, లింకులను ఓపెన్ చేయకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. అత్యాశకు పోతే ఖాతాల్లోని డబ్బులు పూర్తిగా మాయమవుతాయన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు సరైన సమయంలో చేరుకొని ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ఉన్నత పౌరులుగా ఎదగాలన్నారు. విద్యార్థులు ఎలాంటి వ్యసానాలకు గురి కాకుండా చదువుపై శ్రద్ధ వహించి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చక్కగా విని బోధన చేయాలన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యాలను ఎంచుకొని చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్‌రెడ్డి, మురళి, విజయ, లావణ్య, రామేశ్వరమ్మ, అనిత, ఎఎస్ఐ జకీరుల్లా, పోలీస్ సిబ్బంది చంద్రశేఖర్, సీనయ్య, కృష్ణయ్య పర్వతాలు తదితరులు ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ కురుమూర్తి

## రిజర్వాయర్ కోసం ప్రాజాభిప్రాయ సేకరణ

**వెల్దండ, నవంబరు 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామ పరిధిలో నిర్మిస్తున్న ఇర్విన్ రిజర్వాయర్ కోసం 1200 ఎకరాల భూమి అవసరం ఉంటుందని, అజిలాపూర్ గ్రామంలో కేవలం 187 ఎకరాల సేకరణ, ఇర్విన్ గ్రామంలో మిగిలిన భూములు ఉన్నాయని తహసీల్దార్ కార్తీక్‌కుమార్ పేర్కొన్నారు. రిజర్వాయర్ కోసం భూముల సేకరణ కోసం వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామంలో తహసీల్దార్ కార్తీక్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజాభిపాయ సేకరణ చేపట్టగా ఎక్కువ భూ నష్ట పరిహారం చెల్లించాలని రైతులు కోరడంతో... ఏ రైతు ఎంత భూమి నష్టపోతారో దాని ప్రకారం డబ్బులు చెల్లించడమవుతుందని, సర్వే చేపట్టి ఏ రైతు ఎంత భూమి కోల్పోతారో అట్టి రైతులకు మార్కెట్ ధర ప్రకారం నష్ట పరిహారం చెల్లిస్తుందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు విధించిన డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. రిజర్వాయర్ కోసం చేపట్టే సర్వేను రైతులు అడ్డుకోవదని తహసీల్దార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ ప్రసాద్, గిర్దావర్ శంకర్, సర్వేయర్ శ్రీధర్‌రెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.



ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్న దృశ్యం

## శ్రీశ్రీశ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయంకు ప్లేట్ల వితరణ

**పెబ్బేరు నవంబరు 6 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం కు పెబ్బేరు పట్టణ వాసులు శ్రీ వివేకానంద విద్యాలయం, కోచింగ్ సెంటర్ అధినేత ఆర్ నరసింహనాయుడు,వారి కుటుంబ సభ్యులు ప్లేట్లను వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆలయ ప్రధాన కార్యదర్శి,వడ్డే ఈశ్వర్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాముల బిక్షలో ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని దృష్టిలో ఉంచుకొని నరసింహ నాయుడు స్వామి వారు ప్లేట్లు వితరణ చేయడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా నరసింహనాయుడని ఆలయ కమిటీ తరపున అభినందించడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన్ చారి,తిమ్మా పురం నారాయణ,స్వామి, పున్న శ్రీనివాసులు, కర్నాటి శ్రీనివాస్ గౌడ్, బీసీవెంకట్,వై మల్లి కార్జున్ రెడ్డి,డి చిన్న రాములు , నారాయణ, దిలీప్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



స్వాములకు ప్లేట్లను అందిస్తున్న దృశ్యం

## కులగణన దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం

◆ కాంగ్రెస్ ఓబీసీసెల్ జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య ◆ ఓబీసీసెల్ ఆధ్వర్యంలో సంబరాలు



**మహబూబ్‌నగర్, నవంబరు 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ కులగణన సర్వే చేపట్టడం దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య అన్నారు. కులగణన సర్వే చేపట్టినందుకు ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం తిరుపతయ్య మీడియాతో మాట్లాడుతూ భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకొని బలహీనవర్గాలకు విద్యా, సామా జిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కులగణన చేపడుతామని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం కులగణన చేపట్టకుండా బలహీన వర్గాలను అన్ని విధాల మోసం చేసిందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ సమగ్ర సర్వే చేపడుతుండడం సంతోషంగా ఉందన్నారు. ఓబీసీసెల్ నాయకులు, కార్యకర్తలు ఈ సర్వేలో చురుగ్గా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, ఓబీసీసెల్ పట్టణ అధ్యక్షులు బండి మల్లేష్, నాయకులు అశోక్ యాదవ్, టీవీ గౌడ్, కృష్ణయ్య, గిరి గౌడ్, గోవర్ధన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మద్దిగట్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

**భూత్పూర్, నవంబరు 6, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం మద్దిగట్ల, పోతుల మడుగు, కప్పెట గ్రామాలలో మహిళా సంఘాలు, ఐకెపి ఆధ్వర్యంలో బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేసిరెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరు గాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు ఊరూరా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంధులు కల్గకుండా ముందుగానే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టిందని తెలిపారు. గత ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యం కొనేందుకు ముందుకు రాక రైతులు ధాన్యంతో కల్లాల లో ఎదురు చూసేవారని, తూకం సమయంలో తాలు, పొట్టు అంటూ క్వింటాల్ కు ఐదారు కిలోల ధాన్యాన్ని తరుగు తస్తూ రైతులకు తీరని నష్టాన్ని కలుగజేశారని విమర్శించారు. ఈ కార్యక్ర మాలలో మండల వ్యవసాయాధికారి మురళిధర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు భూపతిరెడ్డి, హరియా నాయక్, దెంది లక్ష్మీకాంత్‌రెడ్డి, తమన్నగౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, కిట్టురెడ్డి, మధుసూధన్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, సాయబన్న, యాదగిరిగౌడ్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమము పిఆర్‌టియుతో సాధ్యం



మాట్లాడుతున్న పిఆర్‌టియు నాయకులు

**ఉట్కూర్, నవంబరు 6 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారికి అవసరం అయినా సర్వీస్ పుస్తకం మండల వనరుల కేంద్రంలో అందజే శారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్‌రెడ్డి, ప్రధాన కార్య దర్శి పి. వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మనం ఈరోజు అనుభవిస్తున్న అన్ని సౌకర్యాలు కేవలం పిఆర్‌టి యు ద్వారా సాధించినవి అన్నారు. నమోదులో భాగంగానారాయణపేట, పట్టణం, మండలంలో నిర్వ హించారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంలు కుసుమ, మాధవి, పిఆర్‌టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, నంసింహారెడ్డి, గౌరవఅధ్యక్షులు ఫజల్, ఉపాధ్యాయులు గురునాథ్, పద్మావతి, నారాయణ, జగన్నాథ్, సలాం, భాస్కర్, ఆంజనేయులు, రవి, గోపాల్, సత్యపాల్, మజ్హర్, మునీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఆంగ్ల మెటీరియల్ అందజేత



విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

**ఉట్కూర్, నవంబరు 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ మెటీరియల్ వితరణ చేశారు. పదో తరగతి విద్యార్థుల కోసం కూతురు జన్మదినం సందర్భంగా అదే గ్రామానికి చెందిన నారాయణపేట జిల్లా లయన్స్ క్లబ్ ఛైర్మన్ రవికుమార్‌గౌడ్ ఇరవై రెండు వేల రూపాయలతో 64 మంది విద్యార్థులకు ఆంగ్ల మెటీరియల్‌ను అందించడం జరిగింది. పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు గోపాల్ అభ్యర్థన మేరకు పేద గ్రామీణ విద్యార్థుల అభివృద్ధి కోసం సేవా భావంతో రవికుమార్‌గౌడ్ మెటీరియల్ అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కూతురు జన్మదినం సందర్భంగా విద్యార్థులు చిత్రపటంతో కూడిన మెమెంటోను జ్ఞాపికగా అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట గవర్నర్ హరినారాయణ భట్టడ్, సదానంద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిశోర్‌కుమార్, కుమార్, రమేష్, గోపాల్, నాగరాజు, గజలప్ప, హర్షద్, సరిత విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 11 నుండి సెవెంత్ జోనల్ అథ్లెటిక్స్ పోటీలు



లింగాలలో గురుకుల పాఠశాలలో క్రీడలకు సిద్ధం చేస్తున్న దృశ్యం

**లింగాల, నవంబరు6 ప్రభాతవార్త:** లింగాల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో సెవెంత్ జోనల్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బాలస్వామి, పిడి వెంకటేశ్వర్లు తెలిపారు. అథ్లెటిక్స్ పోటీలు ఈనెల 11 నుంచి 14 తారీఖు కొనసాగుతాయని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 13 మంది బాలుర గురుకుల పాఠశాలలకు చెందిన విద్యార్థులు 1105 మంది క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడలకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయని వారు తెలిపారు. సిబ్బంది 26 మంది పీఈటీ, పీడిలు పాల్గొంటారని తెలిపారు.

## సిసి రోడ్డును పరిశీలించిన పంచాయతీరాజ్ డిఇ



వాగు కల్వర్టుపై వేసిన సిసి రోడ్డును పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ డిఇ సలీం

**ఇటిక్యాల, నవంబరు 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పుటాన్‌దొడ్డి నుంచి షేక్‌పల్లె వైపు పంట పొలాలకు వెళ్లే వాగు కల్వర్టు గత ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు వాగు దెబ్బతింది. ఈ విషయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ రైతుల పక్షాన ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ దృష్టికి తీసుకుపోయారు. మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి రూ. 5 లక్షలు నిధులు మంజూరు చేయించారు. మంజూరైన నిధులతో వర్షాలకు దెబ్బతిన్న వాగు కల్వర్టుపై రూ.5 లక్షలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో సిసి రోడ్డు వేశారు. అందులో భాగంగా బుధవారం పంచాయతీరాజ్ శాఖ డిఇ సలీం సిసి రోడ్డును పరిశీలించి కొలతలు తీసుకున్నారు. నిబంధనల ప్రకారం సిసి రోడ్డుకు నీటితో క్యూరింగ్ చేయాలని గుత్తేదారులకు సూచించారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, వెంకటన్న తదితరులు ఉన్నారు.

## గూడు కోల్పోయిన నిరాశ్రయులకు ఆర్థిక సాయం



**భూత్పూర్, నవంబరు 6, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు నాలుగు రోజుల క్రితం ఇల్లు కాలి నిరాశ్రయులైన భూత్పూర్ మండలం కప్పెట గ్రామానికి చెందిన బోయ రంగమ్మ, బోయ రమేష్ దంపతులకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి నేతృ త్వంలో కాంగ్రెస్ నాయకులు రు.11వేల నగదుతో పాటు 25కేజీల బియ్యం ఇతోధికంగా ఇచ్చి తమవంతు సహాయాన్ని అందించారు. ఇందులో కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రు.5వేలు, టి వెంకటేశ్వర్‌రెడ్డి రు.2వేలు, కిట్టురెడ్డి, సాయబన్న యాదగిరిగౌడ్, వడ్డె శ్రీనివాసులు, మధుసూధన్‌రెడ్డిలు రు.వెయ్యి చొప్పున మొత్తం రు.4వేలు అందించగా, మధుకర్‌రెడ్డి తన వంతు సహాయంగా 25కేజీల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఇల్లు కోల్పోయిన నిరుపేదలైన కప్పెట గ్రామస్తులు బోయ రంగమ్మ, బోయ రమేష్ కుటుంబానికి ఎమ్మెల్యే జీఎంఆర్‌తో మాట్లాడి ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందించేందుకు కృషిచేస్తామన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

### 8న ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ నూతన భవన ప్రారంభోత్సవం



సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 6 ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల చిరకాలవాంఛ అయినటువంటి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్యుల కళసాకారం చేసిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదములని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు పేర్కొన్నారు. ఈ నెల 08న హైదరాబాద్‌లో ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ నూతన భవన ప్రారంభోత్సవం, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని సీఎంరేవంత్‌రెడ్డిని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వసుజాత, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం బహుకరించి ఆహ్వాన పత్రికను అందించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి వారితో ఆర్యవైశ్య కార్పొరేషన్‌తో పాటు, ఆర్యవైశ్యుల సమస్యలపై చర్చించినట్లు వారు పేర్కొన్నారు.

## ఆత్మకూర్ మార్కెట్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్



మార్కెట్ యార్డులో అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

**ఆత్మకూరు నవంబరు 6 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును బుధవారం ఉదయం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రత్యేకంగా సందర్శించి రైతులతో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి సన్న రకాల వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్న నేపథ్యంలో అధికారులు తగు జాగ్రత్తలు వహించి ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. రైతులు కూడా అధికారులకు సహకరించి వరి ధాన్యం కొనుగోలు విక్రయించేందుకు తోడ్పాటు అందించాలని రైతులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసేందుకు ఎలాంటి ఆటవకాలు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని స్థానిక అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇదిలా ఉండగా వ్యవసాయ మార్కెట్ లోని వరి ధాన్యాన్ని ఎంపిక చేసే విషయంపై స్థానిక వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకుని సరైన సమాధానం చెప్పకపోవడంతో మార్కెట్ యార్డులోని అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంబడి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు మనివర్ధన్‌రెడ్డి ఆత్మకూర్ తహశీల్దార్ చాంద్ పాషా తదితరులు ఉన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం పాటుపడదాం





అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**రాజాపూర్, నవంబరు 6 ప్రభాతవార్త:** బాల కార్మికుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరం పాటు పడాలని పేర్కొన్నారు. మహబూబ్ నగర్ పాన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం అక్టోబర్ నెల 21 నుండి నవంబర్ 20వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చర్యలు తీసుకుంటుంది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి డి. ఇందిరా బుధవారం రాజాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిర్మలాపూర్‌లో చైల్డ్ హెల్ప్‌లైన్, డిసిపియు, డిఎల్‌ఎస్‌ఏ, మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో పిల్లల హక్కులు, చట్టాలు వాటి అమలు పరిచే విషయంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. జిల్లా కార్యదర్శి, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ, మహబూబ్‌నగర్ డి. ఇందిర మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడుల నుంచి ఎలా రక్షణ పొందాలనే పిల్లల హక్కులకు భంగం కలిగితే ఏ చట్టం ద్వారా మనం రక్షణ పొందాలి అనే అంశాలపై వివరించారు. మన జిల్లాలో జరుగుతున్న బాల్య వివాహాలను బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీద్వారా లీగల్ సమస్యలు ఉన్న పిల్లలకు ఎలాంటి న్యాయ సహాయం అందిస్తామనే అంశాలను క్లుప్తంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తిర్మలాపూర్ ప్రదానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు సుధాకర్ మాట్లాడుతూ నేటి సమాజంలో 18 సంవత్సరాలు పిల్లల నుంచి ఏది చెడు ఏది గమనించాల్సిన అవసరం ఉంది. అలాగే డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ గురించి చాలా క్లుప్తంగా వివరించారు. గతంలో జడ్చర్లలో జరిగిన మైనర్ బాలికపై అత్యాచారాన్ని గుర్తు చేస్తూ మరి ఇలాంటి విషయాలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మరి పిల్లలు, తల్లిదండ్రులపై ఉందని చెప్పారు. చైల్డ్ హెల్ప్‌లైన్ కౌన్సిలర్ యాదగిరి, డిసిపియు దశరథ్, అంగన్‌వాడి సూపర్‌వైజర్, పోలీస్ వాఖ వారు పాల్గొన్నారు.

## సువర్ణ బూషితుడైన కురుమూర్తి స్వామి

■ వైభవంగా అలంకారోత్సవం



స్వామివారి ఆభరణాలకు స్వాగతం పలుకుతున్న ముక్కెర వంశీయులు

**చిన్నచింతకుంట, నవంబరు 6 ప్రభాతవార్త:** పల్లె ప్రజల ఆరాధ్యదైవం అమ్మాపురం శ్రీ కురుమూర్తి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారం అలంకారోత్సవం చూడముచ్చటగా జరిగింది. వనపర్తి జిల్లా ఆత్మకూర్‌లోని ఎస్‌బిఐలో భద్రపరిచిన స్వామివారి ఆభరణాలకు గాడి వంశీయులు తొలి పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుండి ఊరేగింపుగా మదనపురం మండలం కొత్తపల్లి, దుప్పల్లి గ్రామాల మీదుగా మధ్యాహ్నం 2 గం.ల ప్రాంతంలో అమ్మాపూర్‌లోకి ఆభరణాలు రాగానే ముక్కెర వంశీయులైన రాజా శ్రీరాంభూపాల్ స్వాగతం పలికారు. ఆభరణాలను తన స్వగృహానికి చేర్చారు. అక్కడ ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆభరణాలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటిశ్రీహరి, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్‌లు స్వర్ణసుధాకర్‌రెడ్డి, సీతమ్మ, నాయకులు జలంధర్‌రెడ్డి, ఛైర్మన్ గౌని గోవర్ధన్‌రెడ్డి, ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, మాజీ ఛైర్మన్‌లు విజయసారథిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సురెందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆభరణాలను భక్తులు దర్శించుకున్నారు. అక్కడి నుండి నంబి వంశీయులు స్వామివారి ఆభరణాలు పెట్టెను తలపై ఉంచుకుని కాలినడకన కేరళ వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ స్వామివారి ఆభరణాలను సాయంత్రం 5 గం.లకు కొండపైకి చేరుకున్నాయి. అక్కడ అధికారులు స్వామివారి ఆభరణాల పెట్టెను తెరిచి ఒక్కొక్క ఆభరణాన్ని లెక్కించి ఆలయ అర్చకులకు అప్పజెప్పారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీ కురుమూర్తి స్వామికి బంగారు ఆభరణాలు అలంకరించడంతో కాంచన గుహ స్వర్ణకాంతులతో పులకరించింది. సువర్ణ బూషితుడైన శ్రీ కురుమూర్తి స్వామిని కనులారా వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. స్వామివారి ఆభరణాల తొలగింపుకు సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ సి.ఎల్లయ్య, ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, పాలక మండలి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**అశ్వ వాహనంపై శ్రీనివాసుడు:** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ కురుమూర్తి స్వామి బుధవారం అశ్వ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి ప్రధానాలయంలో శ్రీదేవి భూదేవి సమేతుడైన స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి వేద పండితుల పూజల అనంతరం చిన్నచింతకుంట దాసులు స్వామివారి సేవను మోస్తూ కొండ దిగువన రాజగోపురం వరకు పల్లెకి సేవ కొనసాగింది. స్వామివారి పల్లకి సేవలో భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి.

### గ్రామీణ ప్రాంతాల్లో 4 నెలల ఉచిత టైలరింగ్



శిక్షణ తీసుకుంటున్న మహిళలు

**మాగనూరు, నవంబరు 6 ప్రభాతవార్త:** ఓఎంఇఎస్ సంస్థ ద్వారా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ రహీముద్దిన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప, అంగన్‌వాడి టీచర్ జగదీశ్వరి పాల్గొన్నిరు. ఓఎం ఐఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ హాజమ్మ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని, మహిళలు కూడా వృత్తి నైపుణ్యం కలిగి ఉండాలని అన్నారు. సమాజంలో మహిళలు ఆర్థిక పరంగా వృత్తి నైపుణ్యం కలిగి ఉండాలని అన్నారు. సమాజంలో మహిళలు ఆర్థికపరంగా, వృత్తి నైపుణ్యం నేర్చుకోవడం ద్వారామహిళ సాధికారత అక్షరాస్యత, విద్య, శిక్షణ అవగాహన కల్పించడం ద్వారా మహిళల స్థితిని పెంచ డంలో సహాయపడుతుంది. జీవిత ఎంపికలను చేసుకునే మహిళలు సామర్థ్యాన్ని సూచిస్తుంది. మహిళా సాధికారత భావనను స్వీకరించే కార్యక్రమాలు, విధానాలను అమలుచేయడం ద్వారా దేశాలు, వ్యాపారాలు, సంఘాలు, సమూహాలు ప్రయోజనం పొందవచ్చు. మహిళా సాధికారత అభివృద్ధి కోసంఅందుబాటులో ఉన్న మానవ వనరుల నాణ్యత పరిమాణాన్ని పెంచుతుంది. కుటుంబ పోషణలో సాయపడు తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్స్ శాంతప్ప, ఓఎంఐఎఫ్ అసిస్టెంట్ శ్రీనివాస్, అనసూయ, నీల్మమ్మ, సావిత్రమ్మ, నరసమ్మ, వెంకటమ్మ, భవాని, రోహిణి పాల్గొన్నారు.

### మీ సేవ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



మీ సేవ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్, నవంబరు 6 ప్రభాతవార్త:** పట్ట ణంలోని అంబేద్కర్ నగర్ కూడలి వద్ద నూతనంగా ఏర్పా టు చేసిన మీ సేవ కేంద్రాన్ని మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 14 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మీ సేవ కేంద్రాల రూపకల్పనకు బీజం పడిందని ఆయన అన్నారు. మీ సేవ కేంద్రాల ఏర్పాటుతో అన్ని రకాల సేవలు ప్రజలకు మరింత సులభతరంగా, వేగంగా అందుబాటులోకి వచ్చాయని ఆయన అన్నారు. ప్రజలు నూతనంగా ప్రారంభించిన మీసేవ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గవినోళ్ల బాలకృష్ణారెడ్డి, జి. లక్ష్మారెడ్డి, గణేష్‌కుమార్, రవికుమార్, ఆనంద్‌గౌడ్, మీసేవ కేంద్రం నిర్వాహకుడు జి. అక్షయ్ కుమార్ పాల్గొన్నారు.

## బ్యాంకులలో బీమా పథకాలపై అవగాహన

**ఇటిక్యాల, నవంబరు 6 ప్రభాతవార్త:** మండల పరిధిలో బుధవారం రాజశ్రీ గార్లపాడు గ్రామంలో జన సురక్ష అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సాసనూల్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ ఖాతాదారులకు భీమా పథకాల పట్ల అవగాహన కోసం మూడు నెలల పాటు జన సురక్ష అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే బ్యాంకులలో ఉండే బీమా పథకాలను ప్రతి ఒక్క ఖాతాదారుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద 18 నుండి 70 సంవత్సరాల వారు సంవత్సరానికి రూ.20లు చెల్లించి, అనుకోని ప్రమాదాల వల్ల ఖాతాదారునికి జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వస్తుందన్నారు. అలాగే ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన కింద 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలలోపు వారు సంవత్సరానికి రూ.436 చెల్లిస్తే వారికి ఎలాంటి ప్రమాదం జరిగినా వారికి రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వస్తుందన్నారు. ఇతర ఇన్సూరెన్స్ పథకాల గురించి చెప్పడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మల్లేష్, ఫీల్డ్ ఆఫీసర్ సాయికుమార్, ఎస్‌ఎస్టీసిఎఫ్‌ఎల్ కౌన్సిలర్లు మధు, కృష్ణ, రవిసాగర్, ఈరన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి ద్విచక్ర వాహనాన్ని నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

**తెల్కపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త :** మద్యం సేవించి ద్విచక్ర వాహనాన్ని నడిపిన వ్యక్తికి జైలుశిక్ష పడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై బి. నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రాకొండ గ్రామానికి చెందిన ఎం. కృష్ణ అనే వ్యక్తి 28.5.2024న సాయంత్రం తెల్కపల్లి గ్రామ శివారులో గల రాకొండ గ్రామానికి వెళ్లే దారిలో శివగంగ ఫంక్షన్ హాల్ దగ్గర ఎస్సై, పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా కృష్ణ తన ద్విచక్ర వాహనాన్ని త్రాగిన మైకంలో నడుపుతూ వస్తుండగా అతనిని ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు చేసికేసు నమోదు చేసి బుధవారం నాగర్‌కర్నూల్ మార్నింగ్ కోర్టు న్యాయమూర్తి రామయ్య ముందు సదరు వ్యక్తిని హాజరు పరచగా కృష్ణకు 10రోజుల జైలుశిక్ష, రూ.500 జరిమానా విధించినట్లు ఎస్సై బి. నరేష్ తెలిపారు.

## సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

**మక్తల్, నవంబరు 6 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం నుంచి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్లు వేసి సర్వే చేసే తేదీలను వివరించారు. మొత్తం మూడు రోజుల పాటు స్టిక్కరింగ్ ప్రక్రియ చేపడతామని, ఆతర్వాత కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని ఎంపిడిఓ రమేష్ తెలిపారు. మండలంలోని కర్ని, ఖానాపూర్, కాచ్‌వార్ గ్రామాల్లో సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## సాఫీగా సాగుతున్న కులగణన సర్వే

**మాగనూరు, నవంబరు 6 ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాలలో మొదటి రోజు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే నిర్వహించారు. మాగనూరు మండల కేంద్రంలో దాదాపు 51వ ఇనోమోరేటర్స్ సర్వే చేస్తున్నారు. ఆరవ తేదీ నుండి 8వ తేదీ వరకు హౌస్ లిస్టింగ్, స్టిక్కరింగ్ వేస్తారు. 9వ తేదీ నుండి సర్వే నిర్వహిస్తారు. మండల స్పెషల్ ఆఫీసర్ ఈశ్వర్‌రెడ్డి, కొత్తపల్లి గ్రామంలో విజిట్ చేశారు. ఎంపిడిఓ రహమతుద్దిన్ మండలంలోని నేరుడుగం వర్కూర్ కొత్తపల్లి గ్రామాలలో జరిగే సర్వేలో పాల్గొన్నారు

## మిషన్ భగీరథ మంచినీటి పైపు లీకేజీ

**ఉప్పునుంతల, నవంబరు 6 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల, తాడూరు మార్గంలో ఉన్న యశోద ఫంక్షన్ హాల్ ముందు మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీలో నీరంతా వృధాగా పోతుంది. పైపులైన్ లీకేజీతో గత రెండు రోజులుగా నీరు వృధాగా ప్రవహిస్తోందని పైపు లీకేజీ జరిగి రెండు రోజులు అవుతున్నా ఎవరు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయమని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణమే పైప్‌లైన్ లీకేజీని సరిచేసి వృధాగా పోయే నీటిని అరికట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## 9న మహబూబ్‌నగర్‌లో గాయకుల ఎంపిక

**బిజినపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త:** నూరేండ్ల నా ఊరు గేయ కావ్యానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి గాయకుల ఎంపిక కార్యక్రమాన్ని ఈనెల 9న నిర్వహించనున్నట్లు జిల్లా గాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. కవి గాయకులు, సంగీత దర్శకులు వరంగల్ శ్రీనివాస్ రచించిన కనీసం 100 సంవత్సరాల పల్లె చరిత్ర, గ్రామీణ జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలను, మానవీయ విలువలను చాటి చెప్పే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. అప్పటి యాస భాషలతో కూడిన విలువైన సాహిత్యాన్ని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో 243 చరణాల గేయకావ్యాన్ని రచించి, 243 మంది గాయనీ గాయకులతో పాడించి చరిత్రలో నిలిచిపోయేలా కార్యక్రమాలు చేయాలనేఆలోచనతో ముందుకు తీసుకెళ్తు న్నట్లు వివరించారు. తెలంగాణరాష్ట్రంలోని అన్నిప్రాంతాల నుండి గాయనీ గాయకులను ఎంపిక చేసే కార్యక్రమం మొదలు పెట్టడం జరిగిందన్నారు. ఇందుకోసం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కళాకారులందరు తరలివచ్చి ఈమంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కరపత్రాల విడుదలలో శివనాగులు, జయప్రకాష్, విజయ్‌కాంత్, దప్పు లక్ష్మణ్, జల్లి కృష్ణ, పికె గౌడ్, రామచందర్, బోనాసిరాజు, కాశిదాసు, కెకె గౌడ్లు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**బిజినపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 కబడ్డి పోటీల్లో, బిజినపల్లి జట్టు విజయం నమోదు చేసింది. రసవత్తరంగా జరిగిన ఫైనల్, ఉత్కంఠపోరులో బిజినపల్లి విద్యార్థులు విజయం సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు మాలతి క్రీడాకారులను అభినందించారు. ఈ జట్టులో కీలకంగా రైడర్‌గా క్యాచర్‌గా ద్విపాత్ర పోషించి, జట్టును విజయతీరాలకు నడిపించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అభినందించారు. ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ చేతుల మీదుగా విజయం సాధించిన విద్యార్థులకు షీల్డ్‌ను, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి విజయం సాధించడం తమకు సంతోషంగా ఉందని ఇంకా మునుముందు క్రీడల్లో రాణించాలని అభినందించారు. తమ విద్యార్థి విజయంసాధించడం పట్ల పాఠశాల పట్ల ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు చదువులో రాణించాలి

**బిజినపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలనుఅధిరోహించాలని తహసిల్దార్ జనుంపల్లి శ్రీరాములు కోరారు. మండల కేంద్రంలోని గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత చదువులు చదువుకుని సమాజానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని, ఉన్నత స్థాయిలో స్థిరపడాలని కోరారు. ఓటుహక్కునమోదుపై విద్యార్థులకు వివరించి చైతన్యపరిచారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు నమోదు చేసుకునేలా తమ తమ గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుమతి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

